క్లుప్తంగా

బ్రాహ్మణులకు అపర కర్మల భవనం

● ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్



ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌ను సన్మానిస్తున్న బ్రాహ్మణ నేతలు

కర్నూలు(అర్బన్): బ్రాహ్మణ అపర కర్మల భవనాన్ని బ్రాహ్మణులకు అప్పగించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. తుంగభద్ర నది ఒడ్డున ఉన్న బ్రాహ్మణ అపరకర్మల భవన నిర్వహణను అధికారికంగా కమిటీకి అప్పగించడం పట్ల బుధవారం ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకటరామరాజు ఆధ్వర్యంలో బ్రాహ్మణ నేతలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌ను కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన కమిటీ

బ్రాహ్మణ అపరకర్మల భవనం నిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్.వెంకటరామరాజు, ఉపాధ్యక్షులుగా మామిళ్లపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా మంకాల కృష్ణకాంత్‌శర్మ, సంయుక్త కార్యదర్శిగా హరిహర నాథ్ దేవి ప్రసాద్, కోశాధికారిగా నూనెపల్లి కృష్ణమూర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మామిళ్లపల్లి విజయకుమార్, అమరవాది విజయ సారధి నియమితులయ్యారు.

నేడు కర్నూలుకు ఆప్కో చైర్మన్ రాక

కర్నూలు(అగ్రికల్చర్): ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి గురువారం కర్నూలుకు రానున్నట్లు జిల్లా మార్కెటింగ్ మేనేజర్ భారతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ఆప్కో కార్యాలయంలో చేనేత సహకార సంఘాల సభ్యులతో ఆయన సమావేశమవుతారన్నారు. చేనేత సహకార సంఘాల్లో సభ్యులుగా ఉంటూ మరణించిన 22 మంది కుటుంబ సభ్యులకు రూ.12,500 చొప్పున పరిహారం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆప్కో దుకాణాలను కూడా తనిఖీ చేయనున్నారన్నారు.

కార్మికులను రెగ్యులర్ చేయాలి

కర్నూలు (న్యూసిటీ): రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రాఘురామకృష్ణ రాజు కోరారు. బుధవారం మౌర్య ఇన్ హోటల్‌లోని పరిణయ ఫంక్షన్ హాలులో టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టీజీ భరత్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రాఘురామకృష్ణరాజు, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆనంద్‌బాబు, ఐఎన్‌టీయూసీ,ఏఐటీయూసీ, టీఎన్‌టీయూసీ బతకన్న, మధు, నరసింహులు, ప్రభాకర్, ప్లంబర్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యుత్‌తో జర భద్రం

➡ వెల్దుర్తి మండలం ఎల్ నగరం గ్రామానికి చెందిన వడ్డె జగదీష్ (22) ఈనెల 20న దేవుని గదిలో కాలిపోయిన బల్బును మార్చబోయి విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు.

➡ కర్నూలు నగరంలోని బీ.క్యాంప్ హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న ఎలక్ట్రిషియన్ చాణక్య (25) ఈనెల 16న పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యుత్ మరమ్మతులు చేస్తూ విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడ్డాడు.

➡ నాలుగు రోజుల వ్యవధిలో జరిగిన ఈ రెండు దుర్ఘటనలే కాదు.. అజాగ్రత్త, అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యం వంటి కారణాలతో చెంతకు చేరితో మృత్యు ఒడిలోకి చేర్చుతోంది.

● సొంత పనులతో అనర్థాలు.. విద్యుత్ సిబ్బంది సేవలే మేలు
● గాలి, వర్షాలు ఆరంభం.. విద్యుత్ ప్రమాదాలకు అవకాశం
● జూలై 2 వరకు జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాలు



కర్నూలు(రాజ్‌విహార్): పొలంలోని పైరుకు నీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు ఏమరుపాటులో మృత్యువాత పడుతున్నారు. పొలాల్లో తెగిపడిన తీగలకు బలవుతున్నారు. విద్యుత్ సిబ్బంది స్థానికంగా అందుబాటులో లేని సమయాల్లో సొంతంగా పనులు చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. అన్నదాతలతో పాటు కాస్తో కూస్తో విద్యుత్ పట్ల అవగాహన ఉన్న విద్యావంతులు సైతం కరెంట్ బలవుతున్నారు. ఫలితంగా బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మరోవైపు అన్నదాత నేస్తాలు, మూగజీవాలు సైతం మృత్యువాత పడుతున్నాయి. ఈ ప్రమాదాల నివారణకు అప్రమత్తత, అవగాహన అవసరమని, విద్యుత్ వాడకం పట్ల తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు. వాన కాలంలో గాలి, వర్షాల వల్ల చెట్లు కొమ్మలు విరిగి విద్యుత్ తీగలను పడడంతో తీగలు తెగిపోవడం, వాటిని తాకడం, తడి చేతితో పనులు చేయడంతో ఎర్త్ రావడం వంటివి జరుగుతుంటాయి. విద్యుత్ పనులను రైతులు, ఇతర వినియోగదారులు సొంతంగా ఏమాత్రం చేపట్టరాదని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రమాదాల బారిన పడాల్సి వస్తుందని ఆయన హెచ్చరిస్తున్నారు. జూలై 2వ తేదీ వరకు విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా వినియోగదారులకు పలు సూచనలు..

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- విద్యుత్ పనులు సొంతంగా చేసుకోరాదు.
- విద్యుత్ వైర్లు తెగి పడి ఉన్నా, వేలాడుతూ ఉన్నా ముట్టుకోరాదు. ఆ వైపు ఎవరినీ వెళ్లనియకండా చూడాలి. సంబంధిత లైన్‌మెన్ లేదా అధికారికి సమాచారమివ్వాలి.
- తడి చేతులతో విద్యుత్ పరికరాలు ముట్టుకోరాదు.
- ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజు పోయినప్పుడు కరెంట్ లేదని మరమ్మతులకు వెళ్లరాదు.
- విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లపైకి అనధికారిక ప్రజలు ఎక్కరాదు.
- మోటారు సామర్థ్యానికి తగిన నాణ్యత ఉన్న వైర్లను వాడాలి.
- సర్వీసు వైర్లు అతుకులు, జాయింట్లు, వదులుగా ఉండడం, స్టార్టర్లు, వైర్లు నేల మీద పెట్టడం ప్రమాదకరం.
- స్టార్టర్‌కు పైకప్పు తొలగించి వాడడం సరైంది కాదు.
- ఎలుకలు, ఉడుతలు, ఇతర కారణాల వల్ల స్టార్టర్ ఉంచిన ఐరన్ (ఇనుప రేకుల డబ్బా) బాక్సుకు షాక్ వచ్చే అవకాశం ఉంది. దానిని తెరిచేటప్పుడు షాక్ వస్తుందో లేదో చేసుకోవాలి.
- మోటారుకు తప్పనిసరిగా ఎర్తింగ్ చేయించుకోవాలి.
- పంపులు పాడవడం, స్టార్టర్ వద్ద ఫ్యూజు పోయినప్పుడు సొంతంగా బాగు చేయడానికి ప్రయత్నించరాదు. విద్యుత్ శాఖ సిబ్బంది, అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్‌లతో మాత్రమే పనులు చేయించాలి.
- తడి ఉన్నప్పుడు పంపు సెట్టును ఆన్ చేయరాదు.
- ప్లగ్గులు పెట్టి మోటార్లు ఆన్ చేయకుండా తప్పనిసరిగా స్టార్టర్‌ను అమర్చుకోవాలి.
- విద్యుత్ లైన్ల కింద చెట్లు నాటడం, తీగలకు తాకిన చెట్లు, కొమ్మలను ఎక్కరాదు.
- స్తంభాలకు ఆధారంగా ఉన్న స్టే వైరును తొలగించడం, వాటికి పశువులను కట్టేయడం చేయరాదు.
- పొలంలో పడి ఉన్న తీగలను చేతితో తాకరాదు.
- పొడవైన ఇనుప రాడ్‌లు, బోరు పైపులు, కేసింగ్ పైపులు తీసుకెళ్లేటప్పుడు తీగలకు తాకకుండా జాగ్రత్త పడాలి.
- అక్రమంగా విద్యుత్ తీగలు పెట్టుకొని వాడడం ప్రమాదానికి దారితీయడమేగాక లో ఓల్టేజీ సమస్య ఏర్పడుతుంది.
- ఎవరైనా విద్యుత్ షాక్‌కు గురైతే వెంటనే స్విచ్ ఆఫ్ చేసి ప్లాస్టిక్ లేదా పొడవాటి కర్రతో ఆ వ్యక్తిని తప్పించాలి. సంబంధిత అధికారులతోపాటు 108 లేదా 104 నంబర్లుకు సమాచారం చేరవేయాలి.
- ఐఎస్‌ఐ మార్కు కలిగిన పంపుసెట్టు వాడడం వల్ల 30 నుంచి 50 శాతం కరెంట్ పొదుపు అవడంతోపాటు ప్రమాదాలు తక్కువే ఉంటాయి.
- మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవడం వల్ల విద్యుత్ ఆదా కావడంతోపాటు లో ఓల్టేజీ సమస్య తగ్గుతుంది. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా నివారించవచ్చు.

భద్రత ముఖ్యం



విద్యుత్ పనులు, పరికరాల వాడకంలో భద్రత చాలా ముఖ్యం. నాణ్యత లేని వాటిని వాడరాదు. ఇంటితో పాటు షాపులు, వ్యాపార సంస్థలకు ఎర్త్ వేయించుకోవాలి. జాయింట్లు ఉన్న తీగలతో జాగ్రత్త. చూసిందే.. తెలిసిందే కదా అని సొంతంగా పనులు చేసుకుంటే ఇబ్బందులు ఎదురవుతాయి.

– తేళ్ల అజయ బాబు, విద్యుత్ తనిఖీ అధికారి, కర్నూలు

సొంతంగా పనులు చేయరాదు



విద్యుత్ ఎంత ముఖ్యమో అంతే ప్రమాదకరం. దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఏ సమస్య వచ్చినా సొంతంగా పనుల చేసుకోరారు. సంబంధిత లైన్‌మెన్, ఏఈల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందాలి. కనీసం సర్టిఫైడ్ ఎలక్ట్రిషియన్‌ను సంప్రదించాలి.

– ఎం.ఉమాపతి, విద్యుత్ శాఖ ఎస్ఈ, కర్నూలు

ఏఆర్ కన్వర్షన్‌కు అనుమతించండి



డీజీపీకి వినతిపత్రం సమర్పిస్తున్న ఏపీఎస్పీ రెండో పటాలం సిబ్బంది

కర్నూలు: ఏపీఎస్పీ నుంచి ఏఆర్ కన్వర్షన్‌కు (మారిడి) అనుమతించాలని కర్నూలు రెండో పటాలం సిబ్బంది డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి విన్నవించారు. డీజీపీ బుధవారం రెండో పటాలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం (రెండవ పటాలం) కార్యదర్శి హరిశ్చంద్రుడు, ఉపాధ్యక్షులు జయకర్, మద్దిలేటి తదితరులతో కూడిన ప్రతినిధి బృందం డీజీపీని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఏపీఎస్పీ నుంచి ఏఆర్‌కు కన్వర్షన్‌పై వెళ్తే ప్రమోషన్లు త్వరగా పొందేందుకు వీలుంటుందని, అందుకు సంబంధించిన ఫైల్ హెడ్ క్వార్టర్స్ ఆఫీస్‌లో పెండింగ్‌లో ఉందని,ఎలాగైనా తమ సమస్యను పరిష్కరించాలని వారు వినతిపత్రంలో కోరగా డీజీపీ సానుకూలంగా స్పందించారు.

హాస్టల్‌ను సాఫీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోండి

కర్నూలు(అర్బన్):నగరంలోని నెంబర్–2 ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహం సాఫీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకొని విద్యార్థులకు, తమకు రక్షణ కల్పించాలని హెచ్‌డబ్ల్యూఓ ఎం వెంకటరెడ్డి బుధవారం సాయంత్రం సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్‌కు వినతి పత్రం అందించారు. బయటి వ్యక్తులు హాస్టల్‌లోకి వచ్చేందుకు నిరాకరించినందున తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని, ఈ విషయంలో సహచర హెచ్‌డబ్ల్యూఓ సుంకన్న, హాస్టల్ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నామని వివరించారు.

అందరూ గృహాలు నిర్మించుకోవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: కల్లూరు ఇందిరమ్మ కాలనీ లేఅవుట్‌లో ఇంటి స్థలం పొందిన లబ్ధిదారులందరూ ఇళ్లు నిర్మించుకోవాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు సర్వేనంబర్ 217 ఇందిరమ్మ కాలనీ లేఅవుట్‌లోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఇంటి స్థలం పొందిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ లేఅవుట్‌లో సుమారుగా రెండువేల మంది పేదలకు ఇంటి స్థలం కేటాయించగా ఇప్పటికి 350 మంది మాత్రమే ఇళ్లు నిర్మించుకుంటున్నారన్నారు. ఇప్పటికే కాలనీలో ఇళ్ల నిర్మాణాలకు కావాలసిన మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. ఇళ్లు నిర్మించుకుంటామనే లబ్ధిదారులకు అడ్వాన్స్‌గా రూ. 20వేలు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ రామలింగేశ్వర్, కల్లూరు, కర్నూలు అర్బన్ తహసీల్దార్లు టీవీ రమేష్‌బాబు, విజయశ్రీ, కార్పొరేటర్లు సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి, విక్రమసింహారెడ్డి, కల్లూరు సొసైటీ అధ్యక్షుడు శివ శంకర్‌రెడ్డి, హౌసింగ్ ఈఈ నాగరాజు పాల్గొన్నారు.

2న యోగాపై అవగాహన సదస్సు

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జులై 2న యోగాపై ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ పి.చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6 గంటలకు స్థానిక ఎ.క్యాంపులోని కర్నూలు హెల్త్ క్లబ్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ డాక్టర్ కేఈ శ్రీనివాసమూర్తిచే రోల్ ఆఫ్ యోగా ఇన్ డిజిటల్ వరల్డ్ అంశంపై అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు.

మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు అమానుషం

కర్నూలు (టౌన్): మణిపూర్‌లో క్రైస్తవులపై, చర్చిలపై దాడులు అమానుషమని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి కలెక్టరేట్ ఎదురుగా క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ప్ల కార్డులు ప్రదర్శిస్తూ శాంతియుత నిరసన, ధర్నా నిర్వహించారు. వీరికి ఎస్వీ మోహన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. క్రైస్తవ సంఘం నాయకులు కేజే విజయ్‌కుమార్, బేతపూడి సునీల్, జయకాంత్ మాట్లాడుతూ కొంత మంది దుష్ట శక్తులు భారతదేశం ఔన్నత్యాన్ని దెబ్బతీస్తూ క్రైస్తవులపై, చర్చిలపై దాడులకు పాల్పడుతూ వారి మనోభావాలను కాలరాస్తున్నారన్నారు. కార్యక్రమంలో క్రైస్తవ సంఘం నాయకులు జాషువా దానియేలు, ప్రభుదాస్, సోలోమోన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వారాహీ నవరాత్రులు



సూర్యనారాయణ స్వామి ఆలయంలో అమ్మవారికి కలశ పూజ నిర్వహిస్తున్న దృశ్యం

కర్నూలు కల్చరల్: స్థానిక సూర్యనారాయణ స్వామి ఆలయ ఆవరణంలోని మహా గౌరి అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అమ్మవారి వారాహీ నవరాత్రుల పూజలు బుధవారం ముగిశాయి. లలితా సహస్ర నామార్చన, వారాహీ సహస్ర నామార్చన పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయం మేనేజింగ్ ట్రస్టీ శివరామకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

☛ ఓల్డ్‌సిటీ లలితా పీఠంలో పూర్ణాహుతి కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని శాకాంబరిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. కన్యకా పూజ, కుమారి పూజ, దంపతి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లలితా పీఠం పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్య స్వామి సందేశమిచ్చారు. శ్రీ లలితా సంఘం అధ్యక్షులు తెల్లాకుల జ్ఞానేశ్వరమ్మ, లలితా పీఠం ఆస్థాన అర్చకులు మామిళ్ల పల్లి జగన్మోహన్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

ఎల్‌ఎన్‌జీ హబ్‌కు భూమి కేటాయిస్తాం



మాట్లాడుతున్న జేసీ నారపురెడ్డి మౌర్య

కర్నూలు(సెంట్రల్): ఎల్‌ఎన్‌జీ హబ్ నిర్మాణం కోసం నగర శివారులో భూమి కేటాయిస్తామని జేసీ నారపురెడ్డి మౌర్య తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జేసీ ఆధ్వర్యంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్(సీజీడీ)ప్రాజెక్టు జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ముందుగా ఐటీసీఎల్ జనరల్ మేనేజర్ జీవీ సత్యనారాయణ నేతృత్వంలో జిల్లాలోని సీజీడీ ప్రాజెక్టుపై క్లుప్తంగా ప్రదర్శన ఇచ్చారు. ఎల్‌ఎన్‌జీ హబ్, డీఆర్ఎస్ ప్రాజెక్టుల కోసం భూమిని కేటాయించాలని జేసీని కోరారు. అందుకు ఆమె స్పందించి భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పత్తికొండ ఆర్‌డీఓ మోహన్‌దాసు, జిల్లా పౌరసరఫరాల అధికారి ఆచార్యులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు (రూరల్): చేతి వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ సి.గురుశేఖర్ డిమాండ్ చేశారు. నగరంలోని కేకే భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన చేతి వృత్తి సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజు, గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల వెల్లువ

కర్నూలు(హాస్పిటల్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పలు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో బుధవారం అభ్యర్థులు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అభ్యర్థులు పెద్ద ఎత్తున వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. సాయంత్రం 7 గంటల తర్వాత వచ్చిన దరఖాస్తుల్లో మెడికల్ ఆఫీసర్ పోస్టుకు 24, స్టాఫ్ నర్సుకు 190, న్యూట్రిషన్ కౌన్సిలర్‌కు 20, ల్యాబ్ టెక్నీషియన్‌కు 34, డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు 62, సపోర్టింగ్ స్టాఫ్‌కు 95 దరఖాస్తులు వచ్చాయి.

ఫీజు దోపిడీని అరికట్టాలి

కర్నూలు సిటీ: ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజు దోపిడీని అరికట్టాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పీడీఎస్ యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈఓ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. అధికారులెవరూ వినతి పత్రం స్వీకరించేందుకు రాకపోవడంతో లోపలికి వెళ్లి డీఈఓ చాంబర్ ఎదుట ఆందోళన చేపట్టారు. కాసేపటికి పోలీసులు అక్కడికి చేరుకుని విద్యార్థి సంఘాల నాయకులను త్రీటౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించి, సొంతపూచీకత్తుపై వదిలేశారు. ధర్నాలో పీడీఎస్‌యూ నాయకులు మహేంద్ర, రమణ, హరి, అశోక్, నరేష్, సతీష్ పాల్గొన్నారు.

క్రమంతప్పకుండా వ్యాక్సిన్లు ఇవ్వాలి



మందులను పరిశీలిస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్

కర్నూలు(హాస్పిటల్): ఏఎన్‌ఎంలు తమ పరిధిలోని చిన్నారులందరికీ క్రమం తప్పకుండా వ్యాక్సిన్లు న్ అందజేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వై.ప్రవీణ్‌కుమార్ సూచించారు. బుధవారం పెద్దపాడు సచివాలయంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. గర్భిణులకు, పిల్లలకు అందించాల్సిన వ్యాక్సినేషన్ రికార్డులు, వ్యాక్సిన్ నిల్వ ఉండే శీతలీకరణ పరికరాలను పరిశీలించారు. రోటా, ఎంఆర్ వ్యాక్సిన్‌లను వంద శాతం చిన్నారులకు ఇవ్వాలని సూచించారు. అనంతరం యూపీహెచ్‌సీని తనిఖీ చేసి ల్యాబ్, మందుల స్టాక్, గర్భిణుల రికార్డులను ఆయన పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందజేశారు.

అవ్వా తాతల సంక్షేమానికి కృషి



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

కర్నూలు(రాజ్‌విహార్): అవ్వా తాతల సంక్షేమానికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. బుధవారం రాత్రి ఆయన 12వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. డబరా వీధి, రాధాకృష్ణ టాకీస్ ఏరియాల్లోని ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వృద్ధులకు జగనన్న మేలు చేశారన్నారు. అధికారం చేపట్టిన మరుక్షణమే పింఛన్ల పెంపుపై తొలి సంతకం చేశారన్నారు. సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నవీన్, హనీఫ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేద్దాం



మాట్లాడుతున్న ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు(రాజ్‌విహార్): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో 50, 51, 52 వార్డుల కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఎన్నికల్లో గెలుపు కోసం పని చేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకురాలు విజయమనోహరి పాల్గొన్నారు.

పీవీకి ఘన నివాళి



పీవీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

కర్నూలు కల్చరల్: నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంకల్ బాగ్‌లోని హరిహర క్షేత్రంలో బుధవారం మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాడి చర్ల ఫౌండేషన్ అధ్యక్షులు కె.చంద్రశేఖర కల్కూర,కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కల్లె చంద్రశేఖర శర్మ, హెచ్‌కె రాజశేఖర్,ఏపీ బ్రాహ్మణసేవా సంఘం సమాఖ్యరాష్ట్ర కోశాధికారి హెచ్‌కె మనోహర్‌రావు, తెలుగు భాషా వికాసఉద్యమం కార్యదర్శి జేఎస్‌ఆర్కే శర్మ, నరసం అధ్యక్షులు సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు.

☛ కర్నూలు(రూరల్): పీవీ నరసింహారావు జయంతిని నగరంలోని కళా వెంకట్రావ్ భవనంలో డీసీసీ అధ్యక్షుడు సుధాకర్ బాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈసందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు చేసి దేశాభివృద్ధిలో పీవీ కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ గుప్త తదితరులు పాల్గొన్నారు.

కేసుల్లో ఇరుక్కుని జీవితం నాశనం చేసుకోవద్దు



మాట్లాడుతున్న డీఎస్పీ నాగభూషణం

కర్నూలు: పోలీసు కేసుల్లో ఇరుక్కుని జీవితం నాశనం చేసుకోవద్దని ట్రాఫిక్ డీఎస్పీ నాగభూషణం విద్యార్థులకు సూచించారు. నగర శివారులోని ఎడిఫై స్కూల్‌లో బుధవారం ట్రాఫిక్ నిబంధనలపై ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు డీఎస్పీ అవగాహన కల్పించారు. లైసెన్స్ లేకుండా విద్యార్థులు వాహనాలు నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. స్నేక్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ ప్రమాదకరమన్నారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా, నా క్లయింట్ అయిన శ్రీమతి బుసిగారి స్మిత W/o బుసిగారి మధుసూధన్‌రెడ్డి, R/o ఇ.నెం. 128, కదుమూరు (గ్రా), మిద్దూరు (మం), నంద్యాల (జిల్లా) గారు వారికి చెందిన దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తికి చెందిన లింక్ దస్తావేజు నెం. 4396/1986, తేది: 17-07-1986 Regd in SRO Kurnool ను వారి స్వంత గ్రామమైన కదుమూరు గ్రామం నుండి పని నిమిత్తం మిడుతూరు మండల రెవిన్యూ ఆఫీసునకు ఆటోలో ప్రయాణిస్తుండగా పోగొట్టుకొనియున్నారు. కావున సదరు దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల దిగువ తెలిపిన అడ్రస్సులో తెలియపర్చగలరని కోరుతున్నాను. అట్లుగాక సదరు దస్తావేజుపైన ఎవరైన ఏ విధమైన లావాదేవిలు జరిపిన యెడల అట్టివారు నా క్లయింటు తీసుకొన బోవు చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురు.

షెడ్యూలు ఆస్తి: కర్నూలు డి॥, కల్లూరు సబ్ డి॥, కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్‌లో చేరిన 87వ వార్డు కల్లూరు గ్రామ పొలంలోని సర్వే నెం. 659/1 దాఖలా భూమిలో వేయబడిన L.P.No. 495/1982గా అప్రూవల్ కాబడిన సనత్ నగర్ నందలి ప్లాట్లపైకి 77వ నెంబరు ప్లాటు స్థలమునకు చెక్కుబంది మరియు కొలతలు.

తూర్పు: 50 అడుగుల వెడల్పు గల రోడ్డు, పడమర: 67వ నెంబరు ప్లాటు, ఉత్తరం: 76వ నెంబరు ప్లాటు, దక్షిణం: 78వ నెంబరు ప్లాటు. ఈ నలుదిశలకు లోనైన ప్లాటు స్థలమునకు కొలతలు: తూర్పు–పడమర: 65 అడుగులు (లేక) 19.8120 మీటర్లు, ఉత్తరం–దక్షిణం: 40 అడుగులు (లేక) 12.1920 మీటర్లు. ఈ ప్లాటు స్థల విస్తీర్ణం 2600 చ॥అ॥ లేక 288.88 చదరపు గజాలు గల ప్లాటు మాత్రం.

G.S.Vijaya Bhaskar Reddy, BA, BL, Advocate,
H.No. 87-1077, Ganesh Nagar, Nandyal Road, Near Partha Sarathi Towers, Kurnool. Cell: 93479 28866, 99854 74567

భవనము కావలెను

రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్ నందలి ప్రీమియం రిజిస్ట్రేషన్ సెంటర్స్ కర్నూలులో స్థాపించడం కొరకు 7000 నుండి 10000 చదరపు అడుగుల భవనము కావలెను. ప్రభుత్వ నిబంధనల ప్రకారము అద్దె చెల్లించబడును.

సంప్రదించు చిరునామా: జిల్లా రిజిస్ట్రార్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్, కర్నూలు బ్లాక్ నెంబర్ 2 & 4, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు కాంప్లెక్స్, అబ్బాస్ నగర్, కర్నూలు.

చిరస్మరణీయులు

నీతిమంతుని జ్ఞాపకము చేసికొనుట ఆశీర్వాదకరమగును. - సామెతలు 10:7

మీరు మా మధ్యలో లేనప్పటికీ మీ ప్రేమానురాగాలు, మీ జ్ఞాపకాలు మా హృదయాలలో పదిలంగా ఉన్నాయి.

A Decent, Dignified & Disciplined Gentleman

భార్య: శ్రీమతి పి. జయరత్నమ్మ

దత్తులు Rtd. H.M.

కుమారులు, కోడళ్ళు

కుమార్తె, అల్లుడు

మనవళ్ళు, మనవరాళ్ళు

జననం: 13.09.1937 మరణం: 29.06.2012

బక్రీద్ శుభాకాంక్షలు

THE BEST COACHING CENTRE IN KURNOOL SINCE 2006

స్ఫూర్తి అకాడమి

STATE AND CBSE TUITIONS 17 YEARS OF EXCELLENCE

- 10th & Inter Special Coaching & Tuitions for LKG to 10th & Intermediate
- Subject wise Coaching available for State / CBSE.
- English Grammar for all Classes & Spoken English.
- IIT Foundation Course for 6th, 7th, 8th & 9th.

సెల్: 97035 01518

బక్రీద్ శుభాకాంక్షలు

కర్నూలు జిల్లా ముస్లిం సోదర, సోదరీమణులకు, ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు బక్రీద్ శుభాకాంక్షలు

చైర్మన్

వైస్ చైర్మన్

కర్నూలు అర్బన్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లి., కర్నూలు.

బక్రీద్ శుభాకాంక్షలు

ఉస్తాద్ మహబూబ్ అలి
మైనార్టీ వైఎస్సార్‌సీపీ నాయకులు, ఓల్డ్ టౌన్, కర్నూలు

ఎం.ఎ.హాఫీజ్ ఖాన్ గారు
ఎమ్మెల్యే, కర్నూలు

ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా యొక్క బక్రీద్ శుభాకాంక్షలు.

సనావుల్లా,
మైనార్టీ వైఎస్సార్‌సీపీ నాయకులు, 4వ వార్డు, కర్నూలు మున్సిపాలిటీ, కర్నూలు

ఇట్లు 4వ వార్డు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు, కర్నూలు